www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 2 జూలై 2023

5

పశ్చిమ గోదావరి



మళ్లీ ఎండ మంట

ప్రజాశక్తి - ఆకివీడు

ఎండలు మళ్లీ భయపెడుతున్నాయి. వర్షాకాలమొచ్చి రుతుపవనాలు వచ్చినా పెద్దగా వర్షాలు కురవలేదు. నాలుగు రోజులు మబ్బులతో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. గత 10 రోజులుగా వరుణుడి జాడ కానరాని పరిస్థితి ఉంది. దీనికితోడు పగటిపూట ఉష్ణోగ్రలు వేసవిని తలపిస్తూ ఎండ సుర్రుమన్పిస్తోంది. రెండు రోజులుగా పట్టణంలో మధ్యాహ్నం 12 గంటలకే రోడ్లు ఖాళీగా వెలవెలబోతున్నాయి. ఇది వర్షాకాలమా.. వేసవి కాలమా అని పలువురు చర్చించుకుంటున్నారు.



నిర్మానుష్యంగా ఆకివీడు సెంటర్

జిల్లాలో ముగిసిన 'పోలవరం పోరుకేక'

ఏలూరు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశం

ఆరు రోజులు ఆరు మండలాల మీదుగా

135 కిలోమీటర్లు సాగిన యాత్ర

25 గ్రామాల ప్రజలతో

పాదయాత్ర బృందం మమేకం

తిలకం దిద్ది.. హారతులిచ్చి

స్వాగతం పలికిన గ్రామస్తులు

ముంపు గ్రామాలు, పునరావాస కాలనీల్లో

సమస్యలపై ఘొల్లుమన్న నిర్వాసితులు

ధైర్యం చెబుతూ అండగా ఉంటామని నేతల భరోసా

తరలొచ్చిన జాతీయ, రాష్ట్ర నాయకులు

దారి పొడవునా టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిఎస్‌పి, ప్రజాసంఘాల మద్దతు



ఏలూరు నగరంలో పాదయాత్ర అగ్రభాగాన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాగుతున్న పోలవరం పోరుకేక పాదయాత్ర శనివారం జిల్లాలో ముగిసింది. హనుమాన్ జంక్షన్ వద్ద కృష్ణా జిల్లాలోకి ప్రవేశించింది. జూన్ 26వ తేదీ నుంచి జులై ఒకటో తేదీ వరకూ ఆరు రోజులపాటు జిల్లాలో యాత్ర సాగింది. తొలిరోజు 26వ తేదీ అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం గ్రామం నుంచి గోదావరి దాటి వేలేరుపాడు మండలం రుద్రమ్మకోట వద్ద ఏలూరు జిల్లాలోకి ప్రవేశించింది. అక్కడ నుంచి కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు మండలాల్లోని 25 గ్రామాల మీదుగా యాత్ర సాగింది. పోలవరం నుంచి బుట్టాయగూడెం వరకూ ఉపయాత్ర నిర్వహించారు. మొత్తంగా 135 కిలోమీటర్ల మేర జిల్లాలో పాదయాత్ర సాగింది. మొత్తం 17 చోట్ల సభలు, ఆరుచోట్ల బహిరంగ సభల్లో నాయకులు మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర నాయకులు తరలొచ్చి యాత్రకు సంఘీభావం తెలపడమే కాకుండా, పాదయాత్రతో కలిసి అడుగులు వేశారు. తొలిరోజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, వి.వెంకటేశ్వర్లు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి పాల్గొనగా, రెండోరోజు ప్రత్యేక హోదా సాధన కమిటీ కన్వీనర్ చలసాని శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ చందా లింగయ్యదొర తమ మద్దతు ప్రకటించారు. మూడో రోజు కేంద్ర కమిటీ సభ్యులు విక్రమ్ సింగ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, పాల్గొనగా, నాలుగో రోజు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి, ఐదోరోజు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఆరోరోజు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, బిఎస్‌పి నాయకులు నేతల రమేష్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిఎస్‌పి, ప్రజాసంఘాల మద్దతు

పోలవరం పోరుకేక పాదయాత్రకు టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిఎస్‌పి నాయకులు ప్రతి మండలంలోనూ ఎదురేగి పోరుయాత్ర బృందానికి మద్దతు ప్రకటించారు. టిడిపి, జనసేన మండలాధ్యక్షుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, స్వాగతం పలకడమే కాకుండా పాదయాత్రతో కలిసి నడిచి సభల్లో పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలం ములగలంపల్లిలో టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాస్ మద్దతు పలకగా, జంగారెడ్డిగూడెంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు, ఏలూరులో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడేటి చంటి మద్దతు తెలిపారు. జనసేన పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు, ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆశావర్కర్స్ యూనియన్, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్, ఐలు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, గిరిజన సంఘాలు పెద్దఎత్తున మద్దతు పలికాయి. విశాఖపట్నం, కాకినాడ, పశ్చిమగోదావరి జిల్లా తదితర ప్రాంతాల నుంచి పాదయాత్ర బృందానికి మద్దతు పలికేందుకు ప్రజాసంఘాల నేతలు తరలొచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నాయకుల మండిపాటు

జిల్లాలో ఆరు రోజుల పాటు సాగిన పోరుకేక పాదయాత్రలో పాల్గొన్న నాయకులు నిర్వాసితుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చిన పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు, భూపరిహారం రూ.ఐదు లక్షలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద పరిహారం రూ.పది వేలు తక్షణం అందించాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం ఇవ్వాలని, నిర్వాసిత కాలనీల్లో తాగునీరు, బడులు, ఆసుపత్రులు, శ్మశాన వాటికలు వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. పాదయాత్రకు నిర్వాసితుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ప్రతి గ్రామంలోనూ పాదయాత్ర రథసారధి వి.శ్రీనివాసరావుకు వినతుల రూపంలో తమ సమస్యలను తీసుకొచ్చారు. నిర్వాసితుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల నాలుగో తేదీ విజయవాడలో జరగనున్న బహిరంగ సభ తర్వాత అన్ని పార్టీలను కలుపుకుని కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రతి గ్రామాన్నీ సమర క్షేత్రంగా మారుస్తామని హెచ్చరించారు.

ఆకట్టుకున్న యువత.. ఉత్సాహపర్చిన ఆటపాటలు

పాదయాత్రలో అత్యధికంగా యువతీ, యువకులు పాల్గొన్నారు. ప్రతిరోజూ దాదాపు 500 మంది వరకూ యువతీ యువకులు పాదయాత్రలో నడిచారు. దీంతో పాదయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజానాట్యమండలి కళాకారులు పాదయాత్ర బృందాన్ని ఉత్సాహపరిచేందుకు చేసిన డ్యాన్సులు, గీతాలు జనాలను ఉర్రూతలూగించాయి.

ఏలూరు నగరంలో మార్మోగిన 'పోరుకేక'

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, ఏలూరు అర్బన్

పోలవరం పోరుకేక యాత్రతో శనివారం ఏలూరు నగరం దద్దరిల్లింది. తంగెళ్లమూడిలో ప్రారంభమై ఏలూరు నగరం మీదుగా హనుమాన్ జంక్షన్ వరకూ సాగింది. పాదయాత్రకు అడుగడుగునా వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు నీరాజనాలు పలికారు. టిడిపి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జులు బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్యం కృష్ణచైతన్య, బిఎస్‌పి నాయకులు నేతల రమేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు మద్దతు ప్రకటించారు. ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్, చేతివృత్తిదారుల సంఘం, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. తంగెళ్లమూడి, వన్టౌన్ పంపుల సెంటర్, పవర్ పేట రైల్వేస్టేషన్, ఆర్ఆర్‌పేట, ఫైర్‌స్టేషన్, వట్లూరు మీదుగా ఈ యాత్ర సాగింది. ఆర్ఆర్‌పేట పార్క్ వద్ద జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, బిఎస్‌పి నాయకులు నేతల రమేష్, కాంగ్రెస్ నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, సిపిఎం నాయకులు వి.ఉమామహేశ్వరరావు, సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడారు. పాదయాత్రకు టిడిపి నాయకులు బడేటి చంటి రూ.పది వేలు విరాళం ప్రకటించగా, చేతివృత్తిదారుల సంఘం నాయకులు పిచ్చుకల ఆదిశేషు తమ సంఘం తరపున రూ.11,300 విరాళంగా పాదయాత్ర నాయకులకు అందించారు.

నిర్వాసితుల గోడు సిఎంకు పట్టడం లేదు


రెడ్డి అప్పలనాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి

పోలవరం పోరుకేక పాదయాత్రకు జనసేన పూర్తి మద్దతు ప్రకటిస్తోంది. నిర్వాసితుల సమస్యలను సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. నిర్వాసితులకు న్యాయం చేయాలి. రెండు లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించలేరా. విభజన చట్టంలోని ప్రత్యేక హోదా గురించి కూడా ప్రభుత్వం మాట్లాడటం లేదు.

జగన్ కేంద్రాన్ని నిధులు అడగటం లేదు

రాజనాల రామ్మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు

పోలవరం నిర్వాసితులను పట్టించుకోకపోవడం దారుణం. బలవంతంగా తరలిస్తున్న పరిస్థితి ఉంది. కేంద్రాన్ని జగన్ నిధులు అడగడం లేదు. అభివృద్ధిపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. నిర్వాసితులపై కనీస కనికరం లేని జగన్ గద్దె దిగాలి. కేంద్రాన్ని నిలదీసి నిధులు తేవాలి.



తోకలపూడిలో మాట్లాడుతున్న కలెక్టర్

అర్హులకు కౌలు కార్డులివ్వండి

కలెక్టర్ ప్రశాంతి ఆదేశం

ప్రజాశక్తి - వీరవాసరం

అర్హులైన ప్రతిఒక్కరికీ తక్షణమే కౌలురైతు కార్డులు అందజే యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం తోకలపూడిలో ఎంపిడిఒ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఎవరికి ఎన్ని సంక్షేమ పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలు ఇచ్చామన్నది ప్రధాన అంశం కాదన్నారు. సంక్షేమ పథకాలకు అర్హతున్న ప్రతి ఒక్కరినీ గుర్తించి వారికి అవసరమైన ధ్రువపత్రాలు అందజేయాలన్నారు. వచ్చే ఆరు నెలల కాలంలో ఏ పథకాలు అమలవుతాయో తెలుసా అని సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. పథకాల క్యాలెండర్ ప్రకారం అర్హులందరికీ తొలుత ధ్రువపత్రాలు అందజేయాలన్నారు. ఒక భూ వివాద సమస్యను తక్షణం పరిష్కరించాలని తహశీల్దార్ సుందరరాజును ఆదేశించారు. జగనన్న ఇళ్ల స్థలాల విషయమై సర్పంచి వీరవల్లి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ సుందరరాజు ఆధ్వర్యంలో మరో బృందం చింతలకోటిగరువులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సర్పంచి దాసరి మహాలక్ష్మీ, ఉప సర్పంచి దాసరి మాణిక్యం, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ మండల కన్వీనర్ మానుకొండ ప్రదీప్, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉండి: ప్రజలు కోరిన ధ్రువపత్రాలు అందించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం పాందువ్వ గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలి రోజు ఒక చిన్న గ్రామంలో 350 ధ్రువపత్రాలను అందించడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం ఉన్నప్పుడే ప్రభుత్వం ఏ కార్యక్రమం తలపెట్టినా విజయవంతం అవుతుందన్నారు. సచివాలయాల పరిధిలో ఒక్క ఇల్లు కూడా వదలకుండా చూడాలన్నారు. పసిపిల్లలకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం, హెల్ప్ డెస్క్, ప్రథమ చికిత్స కేంద్రాలు తదితర ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి అధికారులను, సిబ్బందిని అభినందించారు. అనంతరం ప్రజలకు ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డిసిఒ ఎం.రవికుమార్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్‌విఎస్.నాయుడు, ఎంపిడిఒ ఎ.వెంకటఅప్పారావు, గ్రామ సర్పంచి యామిని ప్రియాంక పాల్గొన్నారు.

మంచి ఫలితాలు తీసుకురావాలి: కలెక్టర్



మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతోపాటు వారికి అవసరమైన ధ్రువపత్రాలను అందించి జగనన్న సురక్ష కార్యకమంలో మంచి ఫలితాలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డు బుధవారం మార్కెట్ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 128 ధ్రువపత్రాలను అందించామని, చిన్న పిల్లలకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని ఇన్‌ఛార్జి కమిషనర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు, వారికి అవసరమైన ధ్రువపత్రాలు ఉచితంగా అందించడమే ఈ పథకం ప్రధానోద్దేశమన్నారు. గతంలో సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే వారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ప్రభుత్వమే ఇంటింటికీ అధికారులను, వాలంటీర్లను పంపించి అర్హతుండి సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి వారికి పథకాలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ కెటి.సుధాకర్, ఎసిపి పి.గౌరు, డిటి విద్యాపతి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం ఆందోళన



పాలకొల్లులో..


ప్రజాశక్తి - పాలకొల్లు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ ఛార్జీల భారాలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో సబ్సిడీలు ఎగ్గొట్టి, స్మార్ట్‌మీటర్ పెట్టి మరింత భారాన్ని మోపాలని చూస్తున్నారని విమర్శించారు. అనంతరం కరెంటు బిల్లులతో జనానికి షాక్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు వలవల శ్రీరామ్మూర్తి, చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, తిరుమాని శ్రీనివాసరావు, టి.గంగరాజు, మల్లుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తణుకు రూరల్: మోడీ భజన చేస్తారా, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేస్తారా అని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. పెంచిన కరెంటు ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఆపరేటర్ కాటూరి రామకృష్ణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, తిరునాధం వెంకటేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, కరెళ్ల అర్జున్, రుద్రాక్షల శ్రీనివాస్, వాటాల నాగేశ్వరరావు, కుడకా వీరభద్రరావు, మల్లాడి మాధవకృష్ణ, వీరవల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వేల్పూరులో వినతి అందిస్తున్న నేతలు



వినతిపత్రం అందిస్తున్న నేతలు

విద్యుత్ కోతలకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి - యలమంచిలి

అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడుతూ వేసవి ముగిసినప్పటికీ ఇప్పటికీ వేళాపాళా లేని కరెంటు కోతలు కొనసాగుతున్నాయన్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం విద్యుత్ కోతలు ఆపాలని కోరారు. విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో దేవ సుధాకర్, సరిపల్లి జయప్రభ, ఏడుకొండలు, రాజేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నేతలు

ప్యాసింజర్ రైళ్లు, చిన్న రైల్వేస్టేషన్ల రద్దు ఆపాలి

రైల్వే అధికారులకు వినతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్యాసింజర్ రైళ్లు, చిన్న రైల్వేస్టేషన్ల రద్దుపై పునరాలోచించి వెంటనే వాటిని పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే అధికారులకు వినతిపత్రం అందించారు. స్థానిక జంక్షన్ రైల్వే స్టేషన్‌లో ఎస్ఎం చక్రవరికి స్వచ్ఛంద, ప్రజాసంఘాల ఆధ్వర్యాన శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీ విజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ప్యాసింజర్ రైళు ఎంతో ఉపయోగకరమని, అటువంటి రైళ్లను రద్దు చేయడం దారుణమన్నారు. సరైన ఆదాయం లేదని చిన్న రైల్వే స్టేషన్ల మూసివేత గ్రామీణులకు చౌకైన రవాణా సౌకర్యం దూరం చేయడమేనన్నారు. దీనిపై రైల్వే ఉన్నతాధికారులు మరోసారి ఆలోచించి చిన్న రైల్వే స్టేషన్లను, ప్యాసింజర్ రైళ్లను యధావిధిగా కొనసాగించాలని కోరారు. విద్యార్థి సంఘ నేత శ్రీకాంత్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచే వచ్చే విద్యార్థులకు ప్యాసింజర్ రైళ్లు ఎంతో ఉపయోకరమన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ చిన్న చిన్న వ్యాపారస్తులకు చిన్న రైల్వే స్టేషన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని, సజావుగా కొనసాగుతున్న ఈ వ్యవస్థను ఎందుకు రద్దు పరుస్తున్నారో తెలియడం లేదని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఉండవల్లి రమేష్ నాయుడు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నినదిస్తున్న నిర్వాహకులు, విద్యార్థులు

యువత అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలి

400 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజును యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అన్నారు. విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంత్యుత్సవాలను పురస్కరించుకుని శ్రీ విజ్ఞాన వేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమాఖ్య అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ సహకారంతో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదిత్య స్కూల్ విద్యార్థులతో 400 అడుగుల జాతీయ పతాకంతో శనివారం ర్యాలీ నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీ ఉదయం 8.30 గంటలకు భీమవరంలోని అల్లూరి సీతారామరాజు 30 అడుగుల విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్, జెడ్‌పి ఛైర్‌పర్సన్, మంత్రులు, ఎంఎల్‌ఎలు హాజరవుతున్నారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు భీమవరంలోని అల్లూరి విగ్రహం వద్ద స్మృతివనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి, ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. భీమవరంలో 400 బైక్‌లతో ర్యాలీ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సరిపిడకల రామారావు, బేతు కృష్ణారావు, కుక్కల బాల, అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కృష్ణంరాజు, ఎం.సూర్యనారాయణరాజు, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, జనపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు న్యాయవాదులు కృషి చేయాలి

ఉమ్మడి జిల్లా మహాసభలో ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాజ్యాంగం రక్షణ కోసం న్యాయవాదులు పని చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ ఉభయ జిల్లాల పదో మహాసభ పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో శనివారం వి.శైలజ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేంద్రప్రసాద్‌తోపాటు సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు మాట్లాడారు. న్యాయవాది వృత్తితోపాటు సామాజిక బాధ్యత కూడా న్యాయవాదులు కలిగి ఉండాలని సూచించారు. జూనియర్ న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్.సూర్యకిరణ్‌శ్రీ, డి.అరుంధతి, ఇ.అన్నమణి, న్యాయవాదులు కె.అప్పిరెడ్డి, డి.రాజగోపాల్, కామన మునిస్వామి, పి.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

28 నుంచి 'హింసపై మహిళల పోరు యాత్ర'

ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ

ప్రజాశక్తి - యలమంచిలి

ఈ నెల 28వ తేదీ నుండి 'హింసపై మహిళల పోరుయాత్ర' ప్రారంభమవుతుందని, ఈ యాత్రలో మహిళలంతా పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చించినాడలోని విప్పర్తిపేట, అరుంధతీపేట, పెద్దపేట, శెట్టిబలిజపేటల్లో స్థానిక మహిళలతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాల విచ్చలవిడిగా విక్రయాల ద్వారా మహిళలపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. వీటిని నియంత్రించాలని కోరుతూ వైజాగ్ నుండి ఈ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, కానేటి ప్రియాంక, స్థానిక నాయకులు మురాల ఝాన్సీ, బుంగ విజయ, మురాల సౌదామణి, శెట్టిమి నాగమణి, ప్రశాంతి, శ్రావణి, శాంతరత్నం, బేబీ సరోజిని, రేవతిమణి పాల్గొన్నారు.



ఐద్వా నేతల ప్రచారం

దాతల సాయం అభినందనీయం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలన్

ప్రజాశక్తి - పాలకోడేరు

పుచ్చలపల్లి సుందరయ్య మజ్జిగ చలివేంద్రానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. పెన్నాడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుచ్చలపల్లి సుందరయ్య మజ్జిగ చలివేంద్రం శనివారంతో 74వ రోజుకు చేరింది. గోపాలన్ చలివేంద్రాన్ని సందర్శించి ప్రయాణికులకు, పాదచారులకు మజ్జిగ అందించి మాట్లాడారు. పాలకోడేరు మండలంతో పాటు వీరవాసరం, భీమవరం ప్రాంతానికి చెందిన దాతలు సహకరించడం గొప్ప విషయమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శేషాపు ఆశ్రయ, ఐద్వా నాయకురాలు నాగలక్ష్మి కృషి ఎనలేదన్నారు. ఈ కార్యక్రమంలో మంగ, భవాని, గోపాలరాజు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - కాళ్ల

ఎస్‌పి యు.రవిప్రకాష్ కాళ్ల పోలీస్‌స్టేషన్‌ను శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్‌లకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భీమవరం డిఎస్‌పి బి.శ్రీనాధ్, ఆకివీడు సిఐ ఎం.గీతా రామకృష్ణ, కాళ్ల ఎస్ఐ ఎజిఎస్.మూర్తి, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

సమిష్టి భాగస్వామ్యంతో డెంగీ దూరం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు మార్గమని, సమిష్టి భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని అరికట్టవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి అన్నారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణ ఆరోగ్య కేంద్రం వీకర్స్ కాలనీలో వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య అధ్యక్షతన తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో డెంగీ మాసోత్సవాలు ప్రారంభించారు. సబ్ యూనిట్ అధికారి మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ఈ డెంగీ నివారణ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ శానిటేషన్, పంచాయితీ వారి సహకారంతో కీటక నియంత్రణ చర్యలు చేపట్టడం, డెంగీ జ్వర లక్షణాలను బట్టి చికిత్స, ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు అన్ని పట్టణ ఆరోగ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం మున్సిపల్ హైస్కూల్, సుబ్బారావుపేట ఐదో వార్డులోని విద్యార్థులకు డెంగీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వార్డు ఆరోగ్య కార్యదర్శులు, ఆరోగ్యసహాయకులు పాల్గొన్నారు.

సుబ్బరాజు సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - గణపవరం

ప్రముఖ దాత మానవతావాది సాగిరాజు సుబ్బరాజు సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత హెండులూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ నంద్యాల రామలింగరాజు అన్నారు. స్థానిక వాటర్ ప్లాంట్ వద్ద జరిగిన సుబ్బరాజు 85వ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సుబ్బరాజు గణపవరం, సరిపల్లి గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా మంచినీరు అందిస్తూ ప్రతి ఏడాది శ్రీరామనవమి సందర్భంగా అన్నదానాలు టిడిపి కళ్యాణ మండపంలో వేద పండితులకు సత్కారాలు 25 ఏళ్లుగా కొనసాగిస్తున్నారని చెప్పారు. సుబ్బరాజు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజేటి సురేష్‌కుమార్, బిజెపి నాయకులు ఇంటి ఉదయభాస్కరరావు, కొయ్యానా సుబ్బారావు, ఎ.సీతయ్య, దగ్గు శ్రీను, దెందుకూరు సుశీల పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం తహశీల్దార్‌గా దుర్గాకిషోర్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం తహశీల్దార్‌గా యడ్ల దుర్గాకిషోర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన వైకెవి.అప్పారావు భీమవరం కలెక్టరేట్‌కు ఎఒగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో భీమవరం కలెక్టరేట్ ఎఒగా పనిచేస్తున్న దుర్గాకిషోర్ బదిలీపై తాడేపల్లిగూడెం వచ్చారు. ఆయనకు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి - ఆకివీడు

ఆక్రమణదారులపై బంగారయ్య భూమికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. కేసుకు సంబంధించి బంగారయ్య తెలిపిన వివరాల ప్రకారం... బంగారయ్య స్వగ్రామం నెలమర్రు మండలం బాబాయిపాలెంలో ఉన్న రెండు సెంట్ల స్థలంలో రియల్ ఎస్టేట్ దారులు దారి కోసం ఆక్రమించి రోడ్డు వేసుకున్నారు. ఆ రోడ్డును తొలగించాలని వారికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో అధికారుల వద్ద మొర పెట్టుకున్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బంగారయ్య న్యాయస్థానం అభ్యర్థించారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన న్యాయమూర్తి బంగారయ్య ఫిర్యాదుపై చర్య తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తూ కలెక్టర్‌కు ఉత్తర్వులు ఇచ్చారు.

గ్రంథాలయ సేవలను వినియోగించుకోండి

ప్రజాశక్తి - పెంటపాడు

ఎపిపిఎస్‌సి గ్రూపు 1,2,3,4, ఆర్‌ఆర్‌బి, బ్యాంకింగ్ వంటి పోటీ పరిక్షలకు సిద్ధపడే విద్యార్థులు పెంటపాడు శాఖ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి ఎండి.జుల్ఫిఖర్ అలి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని, మరిన్ని పుస్తకాలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఉచిత కంప్యూటర్ శిక్షణతో పాటు టైపింగ్, ప్రాథమిక మెలకువలు గ్రంథాలయంలో ఉచితంగా నేర్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఆదివారం పుస్తక పఠనంతో పాటు ఆట-పాటలు, క్విజ్, జనరల్ నాలెడ్జ్, మ్యాజిక్ షో వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భూగర్భ జలాలను కాపాడుకుంటేనే మనుగడ

ప్రజాశక్తి - తణుకు

భూగర్భ జలాలను కాపాడుకోవడం వల్ల నీటి సమస్య ఉండదని కె.శ్యామ్‌కుమార్ అన్నారు. స్థానిక శ్రీ మారుతి జూనియర్ కళాశాల విద్యార్థులకు క్యాచ్ ద రైన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ఇంకుడు గుంతల ద్వారా నీటిని నిల్వ చేసుకుంటే భూగర్భజలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

ప్రజలను మోసగించిన జగన్ : టిడిపి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నవరత్నాల పథకాలతో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన జగన్ ప్రభుత్వనికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారని టిడిపి జిల్లా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సంక్షేమాన్ని, అభివృద్ధిని సర్వనాశనం చేశారని విమర్శించారు. పరిపాలన చేతకాని జగన్‌ను ప్రజలు తిరస్కరింస్తున్నారని చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో విస్తత ప్రచారం పొందుతున్నాయని తెలిపారు.

అనారోగ్య బాధితునికి సాయం

ఆకివీడు :స్థానిక శాంతినగర్‌లో నివసిస్తున్న కుంచాడు మోహన్‌రావు కొంతకాలంగా పక్షవాతంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి గంధం ఉమా సత్యనారాయణ స్పందించి స్పందనలో బాధితుడి తరపున దరఖాస్తు అందించారు. వారం రోజులైనా స్పందించలేదని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి శనివారం రూ.మూడు వేలు అందించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు పింఛన్ అందించాలని కోరారు.

3న దివాకర్ల వెంకటావధాని జయంతి

ప్రజాశక్తి - ఉండి

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలు చేసిన ఆచార్య దివాకర్ల వెంకటావధాని 112వ జయంతి వేడుకలు మండలంలోని యండగండి గ్రామంలో ఈ నెల మూడో తేదీన నిర్వహించనున్నట్లు దివాకర్ల సాహితీ సంస్థ అధ్యక్షులు చెరుకువాడ అప్పల రామకృష్ణవర్మ తెలిపారు. దివాకర్ల వెంకటావధాని జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది కవి పండితులను సత్కరించడం ఆనవాయితీగా మారిందని నిర్వాహకులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ప్రాణదాతలు వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



పాలకొల్లులో మాట్లాడుతున్న డాక్టర్ ఆదిత్యపవన్‌కుమార్

ప్రజాశక్తి - ఉండి

వైద్యుల దినోత్సవం వేడుకలను యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు క్లబ్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ కన్నెగంటి రూత్ కళ, క్లబ్ పరిపాలన అధికారి లయన్ రుద్రరాజు నరసరాజు, ఆసుపత్రి ఎంపిహెచ్ఒ ఎం.రత్నరాజు మాట్లాడారు. అనంతరం డాక్టర్ శామ్యూల్‌ను శాలువ, పూలమాలతో ఘనంగా క్లబ్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు, లయన్ సత్తి బ్రహ్మారెడ్డి, లయన్ గాదిరాజు రంగరాజు, లయన్ కాగిత మహంకాళి, లయన్ భూపతిరాజు హరినాధ్‌రాజు, లయన్ బొండాడ సూర్యబ్రహ్మానందం, లయన్ కలిదిండి సీతారామరాజు, లయన్ పెన్మెత్స రంగప్రసాద్‌రాజు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరం:మండలంలో పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్ డే సందర్భంగా గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు పి.సంతోష్‌నాయుడు, కె.కిరణ్మయి, కె.ప్రియాంకదివ్యలకు ఘనంగా సన్మానం నిర్వహించారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎంపి అసోసియేషన్ కన్వీనర్ ఎం.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కె.పరమేశ్వరరావు, కో కన్వీనర్ వి.శివశ్రీనివాస్, కొటకల అప్పారావు, జి.శ్రీను, సత్యనారాయణ, ఎం.శ్రీను పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

డాక్టర్స్ డే సందర్భంగా శనివారం గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సంతోష్ నాయుడు, రమాకుమారిలను గణపవరం లయన్స్ క్లబ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.నాలుగు వేల విలువైన బ్లడ్ ప్రెషర్ ఆపరేటర్‌ని అందించారు.

పాలకొల్లు : విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఆదిత్య పవన్‌కుమార్ చెప్పారు. వైష్ణవి హైస్కూల్లో జరిగిన డాక్టర్స్ డేలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతగా చదివితే ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. డాక్టర్ లక్ష్మీమౌనిక మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం చేయాలన్నారు. అనంతరం సత్కార కార్యక్రమం నిర్వహించారు. పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.ప్రభాకర్, హాస్పిటల్ కమిటీ సభ్యులు డాక్టర్ చినిమిల్లి గణపతి, చెన్ను విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్‌లో వివిధ విభాగాల్లో ఉన్న డాక్టర్స్‌ను ఘనంగా సన్మానించారు. తొలుత డాక్టర్ బిసి.రాయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతా కుమారి, సునీత, పియుష, నళిని, జయదుర్గా, రేణుకా మాధురి, సౌజన్య, ప్రశాంతి, భవాని, రాంబాబు, కళ్యాణ చక్రవర్తి, భాస్కర్, సుధీర్, రిచర్డ్, డాక్టర్లు, హెడ్ సిస్టర్లు పాతిబా, సుజాత పాల్గొన్నారు. ఎవిఆర్ మున్సిపల్ స్కూలులో విద్యార్థులకు ఉచితంగా దంత వైద్యపరీక్షలు నిర్వహించారు. బ్రష్‌లు, టూత్‌పేస్టులు, పండ్లు పంపిణీ చేశారు. పాలకొల్లులోని వీర మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ డాక్టర్ మల్లుల జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు.

తాడేపల్లిగూడెం :స్థానిక చైతన్య హాస్పటల్‌లో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్స్ డే వేడుకల్లో అప్పడా వైస్ చైర్మన్ లయన్ వడ్డి రఘురామ్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షులు లయన్ కొప్పిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో లయన్ డాక్టర్ కె.కమల పర్యవేక్షణలో జిల్లా గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రఘురామ్, జోన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య మాట్లాడారు. అనంతరం డాక్టర్ మైల్ సామీ, డాక్టర్ కిషోర్‌నాయక్, డాక్టర్ కామాక్షి, డాక్టర్ కమల, డాక్టర్ వినయ్, డాక్టర్ రమాదేవిలను సన్మానించారు.

పాలకోడేరు : పాలకోడేరు కో-ఆపరేటివ్ జూనియర్ కళాశాలలో పాలకోడేరు వాకర్ అసోసియేషన్, కళాశాల సిబ్బంది విద్యార్థులు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి అధ్యక్షతన పాలకోడేరు పిహెచ్‌సి వైద్యులు రంగం నాయుడు, స్వర్ణ నిరంజని, హసీతలను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గుంటూరు రామరాజు, డిఎన్‌ఆర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, కార్యదర్శి కష్ణంరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు ఐకె.రాజు, నాగరాజు, సీత పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే నిర్వహించారు. వైద్యులు ఎం.నవ్యజీవన్, జి.భవానీప్రసాద్‌లను సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి కె.ప్రభాకర్, పిహెచ్ ఎన్ ఎలిజబెత్, హెల్త్ విజిటర్, కమల, ఎంఎల్ హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - ఆచంట

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ఆచంట ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట మండలంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలు ఆచంట, పెదమల్లం పంచాయతీ కార్యాలయం వద్ద ఆయా సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, దిరిశాల విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ శ్రీరంగనాథరాజు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జగన్నాధరావు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు జివిఎన్‌ఎల్ నరసింహరావు, డి.నాని, విఆర్‌ఒలు సీతారాం, శేషు, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పెనుమంట్ర:మండలంలోని భట్లమాగుటూరు, ఆలమూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు సర్పంచి మేడపరెడ్డి వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి, ఓడూరు ఎంపిటిసి సభ్యులు ఈది అనిత, తహశీల్దార్ దండు అశోక్, ఎంపిడిఒ వి.పూర్ణబాబ్జి పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలోని పెనుగొండ, వడలి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గోవర్ధన్, ఎంపిపి పోతినేడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ గురుమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులోని సత్రవ-పాలెంలో ఉన్న సచివాలయం-1లో ఎంపిడిఒ ఉండ్రు బాబ్జి రాజు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమను బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, అందే భుజంగరావు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని అరట్లకట్ట, అగర్తిపాలెం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వైస్ ఎంపిపి సునీల్, మైకేల్ రాజు, చిట్టూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

పోడూరు : మండలంలోని పోడూరు-1, తూర్పుపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ శ్రీ రంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరు పెద్దిరాజు, ఎంపిపి సుమంగళి సాగర్, తహశీల్దార్ ఆర్‌వి.కృష్ణారావు, ఎంపిడిఒ డి.సుహాసిని పాల్గొన్నారు.

నరసాపురం :అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు, సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమమని జాయింట్ కలెక్టర్ ఎం.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్టవరం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువపత్రాలు, కౌలు రైతు కార్డులు పంపిణీ చేశారు.


నరసాపురంలో ధ్రువపత్రాలు అందిస్తున్న జెసి

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తాడి లక్ష్మీనరసింహ, ఎంపిటిసి సభ్యులు నక్కా లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ శివప్రసాద్ యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని చిట్టవరం గ్రామంలో పట్టణ పరిధిలో ఒకటో వార్డు శ్రీహరిపేట సచివాలయాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. అనంతరం నరసాపురం పట్టణం అంబేద్కర్ భవనంలో రూ.7.65 లక్షలతో నిర్మించిన కిచెన్ షెడ్‌ను ఆయన ప్రారంభించారు.

తాడేపల్లిగూడెం : పట్టణంలోని ఒకటి, రెండు, మూడు వార్డులకు సంబంధించి వీకర్స్ కాలనీలో రెండో వార్డ్ సచివాలయంలో, చిన్న తాడేపల్లి గ్రామంలో శనివారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సూర్యతేజ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అడపా దుర్గేష్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు తిరిగి అప్పగించాలనడం సరికాదు

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతపల్లి లక్ష్మి, దిగుపాటి జ్యోతి

ప్రజాశక్తి - భీమవరం

సర్వేలో ఉన్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లను తిరిగి డిఎంహెచ్ఒ కార్యాలయానికి అప్పగించాలని చెప్పడం సరికాదని ఎపి హెల్త్ వాలంటీర్స్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతపల్లి లక్ష్మి, దిగుపాటి జ్యోతి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిఎంహెచ్ఒ ఆదేశాలు అనే పేరుతో జిల్లాలో ఉన్న ఆశా వర్కర్లను పనిచేస్తున్న ఫోన్లు తీసుకురమ్మని సమాచారం ఇవ్వడం దాన్ని ప్రశ్నించిన వెంటనే పనిచేయని ఫోన్లు తీసుకురమ్మని మార్పు చేయడం అధికారుల పనితీరు తెలియజేస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క లెపర్సీ సర్వే జరుగుతుండగా ఆశా కార్యకర్తలను జిల్లా కేంద్రానికి రప్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతి చిన్నపనికి ఆశా కార్యకర్తలపై మానసిక, శారీరక, పని ఒత్తిడిని పెంచుతున్న ఆరోగ్యశాఖ అధికారుల పనితీరు మార్చుకోవాలని కోరారు.

టిడ్కో గృహాలు అందించేవరకూ ఉద్యమం : ఎంఎల్‌ఎ నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

మహిళల సొంతింటి కల నెరవేర్చేవరకు తన ఉద్యమం ఆగదని పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టణంలో ఎన్‌టిఆర్ టిడ్కో గృహాలను వంద శాతం పూర్తి చేసి అప్పగించే వరకు తాను చేస్తున్న నిరసన కార్యక్రమం ఆగదని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. తన ఆందోళనలో భాగంగా పట్టణంలోని 16వ వార్డులో శనివారం ఉదయం ఇంటింటికి సైకిల్‌పై వెళ్లి పేపర్లను పంచారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయంలో టిడ్కో ఇళ్లు 90 శాతం పూర్తి చేస్తే, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో మిగిలిన పది శాతం పూర్తి చేయలేకపోవడం అసమర్ధతకు నిదర్శనమన్నారు.

భీమవరంలో పవన్ సభ ఫెయిల్ : ఎంఎల్‌ఎ గ్రంధి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వారాహి విజయ యాత్ర బహిరంగ సభ తుస్సుమందని, సిఎం జగన్‌లాగా ప్రజా సేవ చేయాలంటే పవన్ వంద జన్మలు ఎత్తాలని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులపై దాడులు చేసిన చంద్రబాబులో మీకు పుచ్చలపల్లి సుందరయ్య, పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్, చే గువేరా ఎవరూ కనిపిస్తున్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. మద్యపానం నిషేధం దశలు వారీగా చేస్తానని ఎన్నికల ముందే సిఎం చెప్పారన్నారు. కంపోస్టు యార్డు కోసం పదేళ్ల అధికారంలో ఉన్న వారిని ఎందుకు అడగడం లేదన్నారు. వంద పడకల ఆసుపత్రి కోసం రూ.10.18 కోట్లు నా బార్డు నిధులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితులు తెలుసుకోవాలని, ఇప్పుడు ఉన్న ఆసుపత్రిని తల్లీబిడ్డల ఆసుపత్రిగా మార్చాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలి

ప్రజాశక్తి - పెనుగొండ

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగిశెట్టి గంగారావు డిమాండ్ చేశారు. కంబాలవారి వీధిలో ఉన్న కమ్యూనిటీ హాలులో కంబాల ఆదినారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత సంఘం సభ్యులు జోగి వెంకటనారాయణ మృతికి సభ్యులు సంతాపం తెలిపారు. గంగారావు మాట్లాడుతూ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, చలుమూరు శ్రీనివాసరావు, సలాది శ్రీను, చాట్రాది నాగేంద్ర, కుడుపూడి వెంకటేశ్వరరావు, బొక్కా సుబ్రహ్మణ్యం, కొల్లాటి శివయ్య పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మొగల్తూరు

వాసవి వనిత క్లబ్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్న సభ్యులు అభినందనీయులని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాచపల్లే బాలాజీ అన్నారు. మొగల్తూరులోని ఆ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు పేదలకు నిత్యావసర సరుకులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రైతులకు పలుగు, పార అందించారు. రామన్నపాలెం పంచాయతీకి చెందిన సైనికుడిని సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాచపల్లి బాలాజీ, విసిఐ నవనిర్మాణ కోచ్ గ్రంధి గంగాధర ప్రవీణ్, రీజన్ చైర్ పర్సన్ పువ్వాడ సత్యనారాయణమూర్తిలను శ్రీ వాసవి వనిత క్లబ్ మొగల్తూరు శాఖ అధ్యక్షురాలు అప్పన విజయలక్ష్మి, కార్యదర్శి గుండు లక్ష్మీకుమారి, కోశాధికారి సీమకుర్తి అరుణలు ఘనంగా సత్కరించారు.

మహారాజశ్రీ తణుకు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఓ.ఎస్.నెం. 308/2018
ఐ.ఎ.నెం. /2018
బిట్వీన్:
పెనుమర్తి అనసూయ ...వాది
అండ్
తుట్టగుంట శ్రీరామచంద్రమూర్తి మరియు 16 మంది ఇతరులు ...ప్రతివాదులు
డి-16: రెడ్డి వెంకట సత్యనారాయణ, తండ్రి: పల్లయ్య, డో.నెం. 9-121, రామాలయం వీధి, వెంకట్రాయపురం టౌన్ షిప్, తణుకు.
పై నెంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు మరియు Injunction ఐ.ఎ.లో నోటీసులు కోర్టు నుండి పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా మీరు తీసుకోకుండా తప్పించుకొనుచున్నందున పై నెంబరు దావాలో సమన్లు మరియు ఐ.ఎ.లో నోటీసులు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయుచున్నారు. కాబట్టి మీరు ది.14-07-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియపర్చనిచో సదరు దావా మరియు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
ఎం.బాబాజీరావు
తణుకు, వాది తరుపు అడ్వకేట్
22-6-23. సెల్: 94406 14905

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టు :: ఏలూరు
టి.ఓ.పి.నెం. 24/2022
బిట్వీన్:
పోలవరపు హనుమంతరావు, తండ్రి: (లేటు) సుబ్బారావు, వేల్పూరు గ్రామం. ...పిటీషనరు
అండ్
1) పోలవరపు శ్రీనివాసరావు, తండ్రి: (లేటు) సుబ్బారావు, వేల్పూరు గ్రామం (ఆర్-2) ...2వ రెస్పాండెంటు
పిటీషనరు తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన
పై నెంబరు గ్రంధములో రెస్పాండెంటు అయిన మీకు పిటీషను సమన్లు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ అవి మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట ది.13-07-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను. మీరు స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నఎడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
ఇవటూరి కిషోర్
తణుకు, వాది తరుపు అడ్వకేట్
01-7-23. సెల్: 98485 44550

విద్యార్థులకు నాణ్యమైన విద్య

ప్రజాశక్తి - మొగల్తూరు

పేదలందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరులోని పెనుమత్స రంగరాజ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అమ్మఒడి నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, సొసైటీ చైర్‌పర్సన్ మోటిపల్లి రాంభాస్కరరావు, నాయకులు అందే భుజంగరావు, కుక్కల కృష్ణమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : మండలంలోని కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి నాలుగో విడత చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సభకు ఎంఇఒ హనుమ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడారు. తొలుత గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి శేషులత పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

పాలకొల్లు :పాలకొల్లు ఫోక్స్ ఫేస్‌బుక్ స్నేహితుల గ్రూపు వారు చిన్నారి బ్రెయిన్ సర్జరీకి రూ.50 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ముందుగా ఫిజియోథెరపీ ఖర్చుల నిమిత్తం శనివారం రూ.15 వేలు అందించారు. పాలకొల్లు ఫోక్స్ సభ్యులు వింజరపు కిషోర్, పులపర్తి రాము, కేతా ప్రవీణ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కెవిఎస్‌ఎల్‌ఎన్.రాజు సహాయం అందించారు. పాలకొల్లుకు చెందిన జక్కంపూడి వెంకటేష్, దేవి దంపతుల మూడు నెలల కుమార్తె మెదడుకు సంబంధించి వింత రోగంతో భాదపడుతోంది. దీని చికిత్సకు రూ.4 లక్షలు అవసరం కాగా దాతల సహాయం కోరుతున్నారు.

NOTICE
In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 890/2019
In A.S.No. 2/2012
Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents
TO: Respondent No-5:
5) Killadi Gayatri, W/o. Nani, Age 42 Years, Female, Hindu, Flat No. 202, Kalki Towers, Bhagyalakshmi pet, Tadepalligudem, West Godavari District, TPGPJCJ.
Please take notice that the abve I.A.No. 890/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on Dt.06-07-2023 form 10:30 A.M. onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.
G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

NOTICE
In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 892/2019
In A.S.No. 2/2012
Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents
TO: Respondent No-5:
5) Killadi Gayatri, W/o. Nani, Age 42 Years, Female, Hindu, Flat No. 202, Kalki Towers, Bhagyalakshmi pet, Tadepalligudem, West Godavari District, TPGPJCJ.
Please take notice that the abve I.A.No. 892/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on Dt.06-07-2023 form 10:30 A.M. onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.
G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.

NOTICE
In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 891/2019
In A.S.No. 2/2012
Between:
1) Edupalli Padmavathi (Died) (Appellant)
2) Edupalli Rama Rao and Others
...Petitioners /Proposed Parties
AND
1) Edupalli Durga Rao (Died)
2) Edupalli Ratna Jayalakshmi and Others
...Respondents /Respondents
TO: Respondent No-5:
5) Killadi Gayatri, W/o. Nani, Age 42 Years, Female, Hindu, Flat No. 202, Kalki Towers, Bhagyalakshmi pet, Tadepalligudem, West Godavari District, TPGPJCJ.
Please take notice that the abve I.A.No. 891/2019 to implead the respndents 2 to 7 as respondents 2 to 7 in the appeal and also to order for all consequential amendments as prayed for. The matter is posted for the appearance of the above respondents 4 to 7 on Dt.06-07-2023 form 10:30 A.M. onwards, n which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicated according to law in your absence.
G.SYAM PRASAD MUKHERJEE
N.SURYA MANI
Tadepalligudem, Advocates,
14-6-23. Tadepalligudem.